॥ "శ్రీమద్భగవద్గీత" – శ్రీ అన్నమాచార్య సంకీర్తన – 09.03.2021 ॥

01. పల్లవి : ఇదివో సుద్దులు ఈ రేపల్లెను ।
కదిసి ఇందరివి గైకొనవయ్య ॥ ॥ ఇదివో ॥

02. చరణం : పలుచని రెప్పల పగటులు నెరపుచు ।
సొలసి నిన్నొకతె చూచెదట ।
తళుకుల గోళ్ళుదండె మీటి ఇదె ।
పలికి నిన్నొకతె పాడెనట ॥ ॥ ఇదివో ॥

03. చరణం : చనవులు నెరపుచు సన్నసేయుచును ।
ననుపున నొక్కతె నవ్వెనట ।
చెనకి యొక్కతె అదె చిగురు గేదగుల ।
వెనక నుండి నిను వేసెనట ॥ ॥ ఇదివో ॥

04. చరణం : అదన నీవు నన్ను అలమి పట్టంగా ।
కొదలి యొక్కతె కని గొఱిగెనట ।
ఎదురనె శ్రీ వేంకటేశ యొకతె నీ ।
చెదరిన అలుకలు చెరిగెనట ॥ ॥ ఇదివో ॥

- - -